www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 3 ఏప్రిల్ 2025

5



సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన స్పోర్ట్స్ కోచింగ్‌లో ఆరు వారాల సర్టిఫికెట్ కోర్స్-2025కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు పిఎస్ సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ మే 6 నుంచి జూలై 2వరకూ నిర్వహిస్తారన్నారు. ఆన్‌లైన్ అప్లికేషన్ కోసం https//www.6wcc.nsnis.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు. అప్లికేషన్స్ అందించాల్సిన ఆఖరి తేదీ 14-04-2025 అని తెలిపారు. ఈ ఆరువారాల క్రీడా శిక్షణ ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, సైక్లింగ్, కెనోయింగ్, కయాకింగ్, క్రికెట్, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, హాకీ, జూడో, కబడ్డీ, ఖోఖో, రోల్‌బాల్, రోయింగ్, సాఫ్ట్‌బాల్, షూటింగ్, స్విమ్మింగ్, టైక్వాండో, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, వాలీబాల్, మొదలైన 29 క్రీడాంశాలలో కోర్సు ఉంటుందని తెలిపారు.

ధాన్యం రైతుకు దక్కని మద్దతు ధర

- కొనుగోళ్లలో దళారులు, మిల్లర్ల పెత్తనం
- తేమ, నాణ్యత పేర తూకంలో కోత
- మిల్లర్ల వైపు కన్నెత్తి చూడని అధికారులు

ప్రజాశక్తి-అమలాపురం

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్మితే రైతుకు మద్దతు ధర దక్కడం లేదు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెట్టే నిబంధనలతో రైతు చేసేదేమీ లేక మళ్లీ దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మద్దతు ధర వస్తుందని ధాన్యం ప్రభుత్వానికి అమ్మితే తేమ శాతం పేరుతో తరుగు అని చెప్పి మిల్లర్లు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో అధిక మంది రైతులు దళారులు వ్యాపారులపైన మొగ్గు చూపుతున్నారు. దీని ఫలితంగా రైతులకు మద్దతు ధర కోల్పోవాల్సి వస్తోంది. రైతు పరిస్థితి దయనీయ స్థితిలో ఉంది. రబీ సమయంలో కూడా ఒక్కోసారి అకాల వర్షాలతో చేలోనే పనలు, కల్లాల్లోనే ధాన్యం రాసులు తడిసిపోవడంతో మిల్లర్లు కొనుగోలు చేయకపోవడంతో అయిన కాడికి దళారులకు అమ్మాల్సి వస్తోంది. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తానన్న ఇన్‌పుట్ సబ్సిడీ క్రాఫ్ డామేజ్ సక్రమంగా అందక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేసి పంటకు పెట్టుబడులు పెట్టి మద్దతు ధర రాక నష్టపోతున్నారు.

6 లక్షల, 17 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా

కోనసీమ జిల్లాలో 1,64,854 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. జిల్లా మొత్తంలో 6 లక్షల 17 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేశారు. జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఇప్పటికే కొనుగోలు కమిటీ సభ్యులకు సూచించారు. ప్రస్తుత రబీ సీజన్‌లో రామచంద్రపురం ప్రాంతంలో వరి కోతలు ప్రారంభమయ్యే సూచనలు ఉన్నాయని, కావున ముందుగా రామచంద్రపురం ఆర్‌బికెల పరిధిలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుందని తెలిపారు. ముందుగా ఆ ప్రాంతంలో గోనెసంచులు జిపిఎస్‌తో సహా వాహనాలు, అందుబాటు, కొనుగోలు సిబ్బందికి శిక్షణలు వంటి తేమ శాతం కొలిచే పరికరాలను వేయింగ్ మిషన్‌లను రైతు భరోసా కేంద్రాలవారీగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఏ విధమైన ఇబ్బందులూ కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశామని అధికారులు చెబుతున్నారు.



కోనసీమలో ప్రారంభమైన రబీ వరి కోతలు

అమ్మిన రెండు రోజుల్లోనే నగదు చెల్లింపు

జిల్లాలో 404 ఆర్ఎస్‌కె కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రబీ పంటకు సంబంధించి ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. గతంలో రైతు ఆర్‌బికె ద్వారా ధాన్యం అమ్మితే 21 రోజులు పూర్తయితే గాని ఖాతాలో డబ్బులు జమ అయ్యేవికావు. అదే దళారికి అమ్మితే రెండు రోజుల్లోనే నగదు చెల్లించడంతో రైతులు బస్తాకు రూ.100 నుంచి రూ.150కు తగ్గినా దళారులకే అమ్మడానికి మొగ్గు చూపేవారు. కానీ ఇప్పుడు 48 గంటల్లోనే రైతులు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. రైతు కష్టపడి ఆర్ఎస్‌కె ద్వారా ధాన్యం అమ్మిన రైస్ మిల్లుకు తరలించిన తరువాత మిల్లర్లు నాణ్యత లోపం పేరుతో బస్తాకు 2 నుంచి 3 కిలోలు తరుగు వసూలు చేస్తున్నారు. అంతేకాక ధాన్యం తేమ శాతం సరిగా లేదు ధాన్యం నుండి వచ్చే బియ్యంలో నూక శాతం అధికంగా ఉంది అని మరింత రేటు కోసేస్తున్నారు. ఈ ఇబ్బందుల కంటే దళారికి ధాన్యం అమ్ముకోవడమే ఉత్తమమని రైతులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం 75 కిలోల బస్తా రూ.1740, సాధారణ రకం 75 కేజీల బస్తా రూ.1725 రావాలి. కానీ రూ.1450 నుంచి రూ.1550 మధ్యలోనే రైతుల నుంచి దళారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. దీని వల్ల రైతులు సుమారు రూ.200 నుంచి రూ.250 నష్టపోతున్నారు.



ధాన్యం బస్తాల పట్టుబడి పడుతున్న రైతులు

ప్రభుత్వ నిబంధనలు ఇలా

రైతులు పండించిన ధాన్యంలో మట్టి రాళ్ల చెత్త పొల్లు వంటివి ఒక శాతం మించకుండా ఉండాలని రంగు మారిన మొలకెత్తిన పురుగులు పట్టిన ధాన్యం 5 శాతం మించకూడదని నిబంధనలు ఉన్నాయి. రైతులు రైతు సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా రైతు ధాన్యం అమ్మడానికి వీలులేదు.

అధికారులు ఏం చెబుతున్నారు

రైతు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవా కేంద్రం ద్వారానే ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా నేరుగా రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించి తాము పండించిన పంటకు మద్దతు ధర పొందాలని తెలుపుతున్నారు. ధాన్యం అమ్మిన 2 రోజుల్లోపు రైతు ఖాతాలో ప్రభుత్వం నగదు జమ చేస్తుందని వారు తెలిపారు.

శాస్త్రీయ అనుభవ యాత్ర శుభ పరిణామం

ప్రజాశక్తి-అమలాపురం

శాస్త్రీయ విజ్ఞాన అంశాలపై ప్రత్యక్ష అనుభవం, అధ్యయనానికి తోడ్పడుతుందని ఆ దిశగా శాస్త్రీయ అనుభవ యాత్ర మంచి పరిణామమని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4, 5 తేదీల్లో శాస్త్రీయ అనుభవ యాత్ర నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఈ యాత్ర పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ఈ నెల 4, 5 తేదీల్లో శాస్త్రీయ అనుభవ యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంచుకోవడానికి రెండు రోజుల పాటు సందర్శన యాత్ర విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఈ సందర్శన మంచి ప్రేరణతో సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంపొందిస్తుందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో కెరీర్ అవకాశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒలు పి.శ్రీకర్, డి.అఖిల, కె.మాధవి, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.రాంబాబు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రావులపాలెం

కోనసీమ ముఖద్వారం రావులపాలెం సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేస్తున్నామని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ట్రాఫిక్ నియంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, డిఎస్‌పి సుంకర మురళీమోహన్, హైవే అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోనసీమ ముఖద్వారం వద్ద ప్రతి శనివారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రావులపాలెం సెంటర్ సుందరీకరణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆకుల రామకృష్ణ, గొలుగూరి వెంకటరెడ్డి, కెవి.సత్యనారాయణ రెడ్డి, సిఐలు విద్యాసాగర్, శేఖర్ బాబు, చిలువూరి సతీష్ రాజు, తహశీల్దార్ బిఎం ముక్తేశ్వరరావు, ఎంపిడిఒ ఇ.మహేశ్వరరావు, గుత్తుల పట్టాభిరామారావు, జె.వెంకటస్వామి పాల్గొన్నారు.



నరసింహమూర్తి దంపతులకు సత్కారం

నరసింహమూర్తికి సత్కారం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉపాధ్యాయునిగా 30 ఏళ్ల పని చేసి ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన ముత్యాల నరసింహమూర్తి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని పలువురు ప్రశంసించారు. భీమనపల్లి శిరంగు రంగనాయకమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో రిటైరైన టీచర్ నరసింహమూర్తి దంపతులను ఆ పాఠశాలలో హెచ్ఎం నూకల సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం ఘనంగా సత్కరించారు. నరసింహమూర్తి దంపతులకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు దేశంశెట్టి నాగరత్నకుమారి, నాగులపల్లి శేషవేణి, ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న, మండల విద్యాశాఖ అధికారి సత్తి సత్య కృష్ణ, నాయకులు కల్వకొలను తాతాజీ, ఏడిద శ్రీను, కల్వకొలను బాబు, పప్పుల నరసింహమూర్తి, అడబాల విజయ్ శ్రీనివాస్, ముత్యాల నారాయణస్వామి, రామ్మూర్తి, ఎనుమల వెంకట సూర్యనారాయణ, అడబాల శ్రీఆంజనేయులు, పీడీ కామన మధుసూదన రావు, అరవ స్వామి నాయుడు, రాయి వెంకటేశ్వరరావు, నడింపల్లి పద్మనాభన్, శివ నాగరాజు, లక్ష్మి, శారద, పూర్ణిమ పాల్గొన్నారు.

ఆక్వా చెరువుకు ఎలా అనుమతిస్తారు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఆక్వా గ్రామ సభలు బుధవారం జి.వేమవరం, ఎదుర్లంక, జి.మూలపొలం, గోగుల్లంక, గుత్తెనదీవి గ్రామ పంచాయితీలలో నిర్వహించారు. మత్స్య శాఖ అభివద్ధి అధికారి గోపాలకృష్ణ హాజరై మాట్లాడుతూ జి.మూలపొలం గ్రామంలో 28.14 ఎకరాలు, గోగుల్లంక గ్రామంలో 243 ఎకరాలు ఆక్వా జోన్ పరిధిలోకి వస్తాయని గుర్తించినట్టు తెలిపారు. జి.వేమవరం, ఎదుర్లంక గుత్తెనదీవి గ్రామంలో ఆక్వా చెరువులు తవ్వడానికి ఇకమీదట ఎటువంటి అనుమతులు లేవని అన్నారు. గుత్తెనదీవి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు లంకలపల్లి శివయ్య మాట్లాడుతూ తన పక్క ఉన్న వ్యవసాయ భూమికి అనుమతి లేకుండా చెరువులు తవ్వటానికి ఎలా అనుమతి ఇచ్చారని, అనేకసార్లు ఉన్నతాధికారులకు తెలియపరిచినా అధికారులు స్పదించలేదని వాపోయారు. తనకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమి మీద కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, అధికారులు స్పందించి చెరువులు తవ్విన వారిపై చర్యకు తీసుకోవాలని అన్నారు. దీనిపై మత్స్య శాఖ అభివద్ధి అధికారి స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిక్కాల శ్రీను, తహశీల్దారు సిహెచ్.విజయశ్రీ, వ్యవసాయ శాఖ అధికారి ఎం.వాణి, విఆర్ఒ వెంకట్రావు, సెక్రటరీ బి.గోవిందరావు పాల్గొన్నారు.



గుత్తెనదీవిలో ఆక్వా గ్రామ సభ

చెరువులను ఆక్వా జోన్‌లో చేర్చేందుకు చర్యలు

ప్రజాశక్తి-ఆలమూరు

తవ్వి వదిలేసిన వివిధ రకాల చెరువులను ఆక్వా జోన్‌లో చేర్చేందుకు చర్యలు చేపట్టినట్టు ఎఇ ఎస్.లక్ష్మీలావణ్య, ఫిషరీష్ అసిస్టెంట్ హెచ్.హెలీనా అన్నారు. మండలంలోని చొప్పెల్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ డేవిడ్ రాజు అదేశాల మేరకు సర్పంచ్ గంగేటి దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన చెరువులు గల రైతులతో బుధవారం వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామ పరిధి రెవెన్యూ భూమిలో 12 మంది రైతులకు చెందిన 8.88 ఎకరాల పరిధిలో 8 చెరువులు ఉన్నాయన్నారు. వాటిని వారి అనుమతితో ఆక్వా జోన్‌లో చేర్చనున్నట్టు వివరించారు. మండల పరిధిలో ఆయా గ్రామాల్లోని రైతులు వివిధ కారణాలతో తవ్విన చెరువులను గుర్తించి వాటిని ఆక్వా చెరువులుగా తీర్చి దిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, కార్యదర్శి ఎం.వెంకట్ రెడ్డి, నాయకులు దంగేటి బాపనయ్య, నాగిరెడ్డి మహేష్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఫిషరీస్ అసిస్టెంట్ హెలెనా

వెంకటేశ్వరరావు సేవలు ప్రశంసనీయం


ప్రజాశక్తి-కొత్తపేట

సుదీర్ఘ కాలం కొత్తపేట, రావులపాలెం మండలంలో పలు పత్రికలకు జర్నలిస్టుగా పని చేసి ఇటీవలి మరణించిన చింతం వెంకటేశ్వరరావు సేవలు ప్రశంసనీయమని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం మందపల్లిలో వెంకటేశ్వరరావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంకటేశ్వరరావుకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చేవారన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి వెంకటేశ్వరరావును చూశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిపి నాయకులు ఆకుల రామకృష్ణ, డిఎస్‌పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎపియుడబ్ల్యుజె అధ్యక్షుడు స్వాతి ప్రసాద్, ఉపాధ్యక్షుడు జగతా రాంబాబు, బోగిశెట్టి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు భార్య కృష్ణవేణి, కుమార్తెలు సీతామహాలక్ష్మి, విజయలక్ష్మి, సోదరుడు కృష్ణ పాల్గొన్నారు.



వెంకటేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ బండారు

కార్టూ'నిజం'



పాస్టర్ ప్రవీణ్ మృతిపై శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరుతూ రామచంద్రపురం పాస్టర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రాజగోపాల్ సెంటర్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పగడాల మృతిపై న్యాయ విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. అనంతరం రామచంద్రపురం ఆర్‌డిఒ, డిఎస్‌పిలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల పాస్టర్లు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలమూరు పాస్టర్ల ఐక్య సంఘటన ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. తహశీల్దారు కెజె.ప్రకాష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.ఎలీషా రాజు, వై.సత్యానందం, ఎన్.లారెన్స్ పాల్, కె.శ్యామ్‌సుందర్, ఎం.ఏసురత్నం, ఎస్‌జె.సుధాకర్, యు.సుందర్ విజయం పాల్గొన్నారు.



రామచంద్రపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు



లైన్‌మ్యాన్‌లను సత్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

అసంఘటిత కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం రాయితీలు కల్పించి ఆదుకోవాలని భీమేశ్వర లైటింగ్, సౌండ్ సిస్టం, టెంట్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. గొల్లవిల్లి పంచాయితీ వాడపర్రులో బుధవారం అసోసియేషన్ మండల అధ్యక్షుడు చప్పిడి దుర్గారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ లైన్ ఇన్స్పెక్టర్ వంగా వెంకట లవ కుమార్, లైన్‌మెన్ భారతి వెంకటేశ్వరరావు, జూనియర్ లైన్‌మెన్ ఎస్.విజయ్‌లను అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సక్రమంగా తడి, పొడి చెత్తల సేకరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

పల్లెల్లో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వంటి వ్యర్థాల సేకరణ సక్రమంగా జరగాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి బి.శాంతలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మామిడికుదురులో ఆమె పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై చర్చించారు. అనంతరం గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణ అర్థవంతంగా జరిగినప్పుడే పల్లెలు స్వచ్ఛతకు నెలవుగా మారతాయని, పంచాయతీకి మంచి గుర్తింపు వస్తుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పిఎస్ఎన్‌కె.రాజు తదితరులు పాల్గొన్నారు

పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి

ప్రజాశక్తి - పి.గన్నవరం

పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించి కంటికి రెప్పలా జాగ్రత్తలు తీసుకోవాలని పి.గన్నవరం సిఐ రుద్రరాజు భీమరాజు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు చేశారు. వేసవి సెలవులు రావడంతో పిల్లలు బయటకు వెళ్లి ఏం చేస్తున్నారో గమనించాలన్నారు. చిన్న వయస్సులో గారాబంతో వారికి మోటార్ బైకులు ఇవ్వరాదన్నారు. వారికి వాహనాలు ఇచ్చి వారి భవిష్యత్తుకు ముళ్ళ బాట వెయ్యొద్దన్నారు. మిత్రులతో కలిసి గోదావరి స్నానాలకు వెళ్లకుండా వారిపై దృష్టి సారించాలన్నారు. అవసరమైతే సాంస్కతిక క్రీడా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు.

4న రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం, రావులపాలెం

ఆత్రేయపురం మండలంలోని 17 గ్రామాల బిసి, ఇడబ్ల్యుఎస్, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 4న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట్ రామన్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11.00 గంటల నుంచి అంకంపాలెం, ఆత్రేయపురం, బొబ్బర్లంక, కట్టుంగ, లొల్ల, మెర్లపాలెం, నార్కెడిమిల్లి గ్రామాల లబ్ధిదారులకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు పేరవరం, రాజవరం, తాడిపూడి, వాడపల్లి, వసంతవాడ గ్రామాల్లో వివిధ బ్యాంకుల బ్రాంచి మేనేజర్ల ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

రావులపాలెం బిసి కార్పొరేషన్ లోన్‌లకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఈ నెల 4న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపిడిఒ ఇ.మహేశ్వరరావు తెలిపారు.

పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచితంగా పాలిటెక్నిక్, కెరియర్ గైడెన్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభించారు. బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరబ్రహ్మం మాట్లాడుతూ సుమారు 15 ఏళ్ల నుండి ఏటా ఉచితంగా మెటీరియల్ అందించి, పాలిటెక్నిక్ కోచింగ్ ఇస్తున్నట్టు తెలిపారు. ఉత్తమ ఫ్యాకల్టీ ద్వారా క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. కోచింగ్ తీసుకున్న విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొల్లంగి శ్రీధర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, వాసా దుర్గాప్రసాద్, ఎలక్ట్రికల్ ఎఇ ప్రసాద్, సంఘం సీనియర్ నాయకులు వైవివి.రమణ, వాకా గోవిందరాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన ఆత్రేయపురం పిహెచ్‌సి ల్యాబ్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జ్వరం కేసులన్నీ తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించి పాజిటివ్ కేసులను సకాలంలో వైద్యం అందించాలన్నారు. గ్రామ పరిసరాలలో దోమలు అభివృద్ధి చెందకుండా మురుగునీటి ప్రదేశాలు, నీరు నిల్వ ప్రదేశాలలో నీటి నిల్వ లేకుండా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని ప్రతి నీటి గుంట ప్రదేశాలలో అబెట్ మందును పిచికారీ చేయడం ద్వారా దోమల లార్వా అభివద్ధి చెందకుండా నివారించవచ్చని మలేరియా, డెంగ్యూ, మరియు ఇతర దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులను నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.సౌమ్య సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, సూపర్వైజర్లు సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రావులపాలెం

పురుగుల మందు తాగిన వ్యక్తి పరిస్థితి విషమించి మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రాము తెలిపారు. ఊబలంకకు చెందిన దామోదర కోటేశ్వరరావు అనారోగ్యం కారణంగా మానసిక స్థితి సరిగా లేనందున ఇంటి వద్ద ఉంటూ బుధవారం పురుగు మందు తాగడంతో స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. మెరుగైన వైద్య నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించడగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుమారుడు దామోదర వెంకన్నబాబు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మాజీ యానిమేటర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మాజీ యానిమేటర్‌పై డ్వాక్రా సంఘాల మహిళలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఉప్పాడ కొత్త పట్నానికి చెందిన సూరి మల్ల ఆదిలక్ష్మి యానిమేటర్‌గా విధులు నిర్వహించారని, ఆ సమయంలో డ్వాక్రా గ్రూపునకు చెందిన రూ.12 లక్షల సొమ్మును ఆమె స్వాహా చేశారని తెలిపారు. ఇదే విషయాన్ని గ్రామ పెద్దల సమక్షంలో పెట్టగా రూ.8 లక్షలు డ్వాక్రా సంఘానికి ఇచ్చిందని, మిగిలిన రూ.4 లక్షల ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పలువురు మహిళలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల నుంచి పోతవరం వెళ్లే రోడ్డులో హైవే బ్రిడ్జి వద్ద మోటార్ సైకిల్‌ను లారీ ఢీకొనడంతో మహిళ తీవ్రంగా గాయపడింది. ఏలూరుకు చెందిన బత్తుల రమణమ్మ ఆమె కుమార్తె మాధవి కలసి బుధవారం స్కూటర్‌పై తూర్పుగోదావరి పసివేదలకు బయలు దేరారు. వారు నల్లజర్ల చేరుకునే సరికి హైవేపై వాహనాలు అధిక స్పీడ్‌తో వెళతాయనే భయంతో పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డుకు మరలారు. ఈ సమయంలో పోతవరం నుంచి నల్లజర్ల వెళుతున్న లారీ వేగంగా వచ్చి మాధవి రమణమ్మ వెళుతున్న స్కూటీని ఢీకొట్టింది. స్కూటీ వెనుక కూర్చున్న రమణమ్మ కాలు లారీ చక్రాల కింద పడి నుజ్జునుజ్జు అయింది. వెంటనే ఆమెను 108లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మురుగు కాల్వలో పడి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-మామిడికుదురు

ఆదుర్రులోని మురుగు కాల్వలో పడి కామరాజులంకకి చెందిన వృద్ధుడు బిరుదుగంటి నాగేశ్వరరావు(64) స్నానానికి దిగి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకున్నట్టు నగరం ఎస్ఐ చైతన్య కుమార్ బుధవారం తెలిపారు. మృతుని కుమారుడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు రాజోలు ఏరియా ఇసుపత్రికి తరలించామన్నారు.

రిలయన్స్ ప్లాంట్‌లో కార్మికుని మరణం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎడిబి రోడ్డులోని రిలయన్స్ బయో ఎనర్జీ ప్లాంట్ నిర్మాణంలో పని చేస్తున్న కార్మికుడు బుధవారం మృతి చెందాడు. పిఠాపురం మండలం ఎఫ్‌కె పాలెంకు చెందిన రంగనాథం నాగబాబు (36)తో పాటు పదిమంది కార్మికులు ప్లాంట్ నిర్మాణంలో పని చేస్తున్నారు. బుధవారం నాగబాబు పని చేస్తుండగా ప్రమాదవశాత్తు పై నుంచి కింద పడి మృతి చెందాడు. మృతదేహాన్ని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ కార్డుదారులకు ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఇకెవైసి తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తహశీల్దారు కెజె.ప్రకాష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మండల రెవెన్యూ కార్యాలయంలో మాట్లాడారు. రేషన్ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడానికి, ప్రజా పంపిణీ వ్యవస్థ దుర్వినియోగాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఇకెవైసి ప్రక్రియను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రేషన్ కార్డుల ఇకెవైసి ప్రక్రియ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. ఈ వ్యవధిలోపు రేషన్ కార్డు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడంలో విఫలమైతే పిడిఎస్ కింద ఆహార ధాన్యాల సబ్సిడీలు నిలిపివేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిపి సుబ్బరాజు, ఆర్ఐ రామాయమ్మ, సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పింఛన్ అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

క్యాన్సర్‌తో బాధ పడుతూ రాజమహేంద్రవరం క్యాన్సర్ ట్రస్ట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మడికి శివారు చిలకలపాడుకు చెందిన కర్రి పాపారావుకు బుధవారం ఆసుపత్రిలో పింఛను అందజేశారు. సచివాలయ ఉద్యోగి హార్టికల్చరల్ అసిస్టెంట్ లావణ్య టిడిపి సీనియర్ నేత అడబాల శ్రీనివాస్ సాయంతో వెళ్లి పింఛను అందజేశారు.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పిఠాపురం

రోజురోజుకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి.సుజాత అన్నారు. బుధవారం ఆసుపత్రిలో గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయానికి ఆహారం తీసుకోవాలని, ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున తగినంత మంచినీరు, లేదా ఇతర సూచింపబడిన పానీయాలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో సాధారణ డెలివరీలు ఎక్కువగా అయ్యే విధంగా సిబ్బంది తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకి 150 నుంచి 180 వరకు డెలివరీలు అవుతున్నాయని, వీటిలో దాదాపు అన్ని సాధారణ డెలివరీలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవలందించిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు

ప్రజాశక్తి - అంబాజీపేట

విధి నిర్వహణలో సేవలందించిన ఉద్యోగులకు ప్రజలలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు అన్నారు. గంగలకురు అగ్రహారం హైస్కూల్లో హెచ్ఎం జి.రాజశేఖర్ అధ్యక్షతన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బళ్ళ శ్రీనివాస్ దంపతులను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ హైస్కూల్‌కు రూ.10 వేల విలువైన కంప్యూటర్ సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఎంఒ బొరుసు సుబ్రమణ్యం, ఎంపిటిసి విత్తనాల భవాని శేఖర్, ఉప సర్పంచ్ బి.రాంబాబు, గ్రామ నాయకులు ఎంఎం.శెట్టి, కట్టా సుబ్రమణ్యం, రాయుడు షణ్ముఖ్, ఎస్ఎంసి చైర్మన్ టి.గోవిందరావు, రిటైర్డ్ జిహెచ్ఎంలు ముషిణి సత్యనారాయణ, ఖండవిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయి చెరువుకు చెందిన టిడిపి నేత మధుర నరసింహమూర్తి కుమారుడు రాజేష్ ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని బుధవారం పలువురు నాయకులు పరామర్శించారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేష్ చిన్నవయసులో ఆకస్మిక మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. రాజేష్ తండ్రి నరసింహమూర్తి, మాజీ జెడ్‌పిటిసి పెయ్యల విష్ణుమూర్తి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో నాయకులు బూసి బుజ్జి దొర, కుసుమే వెంకన్న, బడుగు అబ్బులు, వీరవల్లి చినబాబు ఉన్నారు.

దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలో వివిధ కార్పొరేషన్ లోన్లు దరఖాస్తు చేసుకున్న వారికి ఎంపిడిఒ భీమారావు, బ్యాంకు మేనేజర్లు, కమిటీ సభ్యుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూకు నేదునూరు, ఎన్.పెదపాలెం, నల్లచెరువు, క్రాప, శంకరాయగూడెం, మాగం, పోతుకుర్రు గ్రామాలకు చెందిన వారు హాజరయ్యారు.

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం గర్భిణులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మన పెద్దాపురం ఫేస్‌బుక్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన మన్నూరు ప్రభావతి జ్ఞాపకార్థం ఆమె కుమార్తె కాత్యాయని ఆర్థిక సాయంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనా, వెంకటలక్ష్మి, నానాజీ, భుజంగరావు, గుమ్మిడి చిన్ని, రాజేష్‌కుమార్, నవీన్ నాని, వట్టికూటి సత్యశ్రీను, లక్ష్మి, జయశ్రీ పాల్గొన్నారు.

సీనియర్ ఫ్యాకల్టీలుగా ఎంపిడిఒలు

ప్రజాశక్తి - సామర్లకోట

విస్తరణ శిక్షణా కేంద్రంలో సీనియర్ ఫ్యాకల్టీలుగా ఇద్దరు ఎంపిడిఒలు బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ జె.వేణుగోపాల్ తెలిపారు. ఇప్పటి వరకు ఫ్యాకల్టీలుగా పని చేస్తున్న పి.శ్రీనివాసరావు, వి.ప్రసాద్ విశాఖ జిల్లా పంచాయితీ అధికారి వద్ద రిపోర్ట్ చేశారన్నారు. వారి స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు ఎంపీడిఒ కె.సుశీల, శంఖవరం ఎంపిడిఒ ఎస్ఎస్.శర్మ బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

నూతన పింఛన్ల అందజేత

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని రాజవరం గ్రామంలో లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్లను ఆ గ్రామ టిడిపి మహిళా అధ్యక్షురాలు లాలం కృష్ణవేణి, చింతకాయల రాజుబాబు బుధవారం అందజేశారు.

నీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - కరప

మండలంలోని గొడ్డటిపాలెంలో నీటి తొట్టెల నిర్మాణానికి సర్పంచ్ గోన అనూష బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నీటి తొట్టెలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నక్క బ్రహ్మాజీ, మేడిశెట్టి పాపారావు, ఆలమూరు చిన్నారావు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూలు

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలకు చెందిన రూ.8.77 కోట్ల ఆస్తిపన్నులో మార్చి 31వ తేదీ నాటికి రూ.4.37 కోట్లను వసూలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య చెప్పారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రయివేట్ ఆస్తులకు సంబంధించి రూ.5.07 కోట్ల బకాయిలు ఉండగా రూ.3.81 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు.

సిసి కెమెరాలు తప్పనిసరి

ప్రజాశక్తి - కోటనందూరు

చర్చి, మసీదులు, దేవాలయాల వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ టి.రామకృష్ణ అన్నారు. బుధవారం చర్చ్ పాస్టర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల వల్ల, నేరాలు నిరోధించడంలో సిసి కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

డ్రోన్ పర్యవేక్షణలో గస్తీ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో డ్రోన్ పర్యవేక్షణలో గస్తీని పోలీసులు ప్రారంభించారు. బుధవారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఎస్ఐ ఎన్.రామకృష్ణ తన సిబ్బందితో డ్రోన్ సాయంతో గస్తీ నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పెంకే వారి పేటలో శ్మశాన వాటికను రూ.50 లక్షలతో లయన్ కైలాస భూమిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు నడింపల్లి వినోద్, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, పొన్నాడ పేరయ్య రాజు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం స్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశానాన్ని చదును చేయడం, ప్రహరీ గోడ, రెండు దహన వాటికలు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల బుధవారం పరిశీలించారు. వైద్యుల హాజరు పట్టీని పరిశీలించి సిబ్బంది సక్రమంగా విధులకు హాజరవుతున్నదీ లేనిదీ గమనించారు. సమయ పాలనతో రోగులకు సేవలు అందిస్తున్నదీ లేనిదీ రోగులను అడిగి తెలుసుకున్నారు. అవుట్ పేషంట్ రిజిస్టర్లను తనిఖీ చేసి ఎంత మంది రోగులు వైద్య సేవల నిమిత్తం వస్తున్నదీ పరిశీలించారు. ప్రసూతి విభాగంలో నెలవారీ ఎన్ని కాన్పులు ఎన్ని నిర్వహిస్తున్నదీ రికార్డులను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులైన జ్వరాలు ఇతర వ్యాధుల తీవ్రతను వైద్యులను అడిగారు. ల్యాబ్‌లో అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులు అన్నీ ఆసుపత్రిలో ఇస్తున్నారా లేదా బయటకు వెళ్లి రోగులను తెచ్చుకోమంటున్నా అని ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ తీరును మెరుగు పరచాల్సిన అవసరం ఉందని, రికార్డుల ఆధారంగా చిన్నపాటి లోపాలను గుర్తించామని, వాటిని సరి చేసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఒ పద్మా జ్యోతి, ఇఒపిఆర్‌డి సెలెట్ రాజు, ద్రాక్షారామ సర్పంచ్ అరుణ, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రంవైద్యులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

విద్యార్థుల డైనింగ్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-అయినవిల్లి

విలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి, సిఐ కొప్పిశెట్టి రామకృష్ణ సహకారంతో రూ.లక్ష వ్యయంతో ఆధునీకరించిన విద్యార్థుల భోజనశాలను డిఇఒ ఎస్‌కె.సలీంబాషా, వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతల సమన్వయంతో పాఠశాలలోని పిల్లలందరి కోసం చక్కని భోజనశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, సిఎంఒ సుబ్రహ్మణ్యం, ఎఎంఒ రాంబాబు, డిఎస్ఒ సుబ్రహ్మణ్యం, ఎస్ఎంసి చైర్మన్ చక్రవర్తి, ఎంపిటిసి కె.ఈశ్వరి రాంబాబు, పాఠశాల హెచ్ఎం పివి.రవిప్రసాద్ పాల్గొన్నారు.



డైనింగ్ హాలును ప్రారంభిస్తున్న డిఇఒ, శ్రీనివాసరావు

కల్యాణోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఈ నెల 6 తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే ర్యాలీ శ్రీ జగన్మోహినీ కేశవ స్వామి కల్యాణోత్సవం పోస్టర్‌ను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు బుధవారం ఆవిష్కరించారు. వారం రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు తరలివస్తారని ఆలయ ఇఒ భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు..

టిడిపి నేత జనార్ధన్‌కు శ్రీనివాసరావు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అంబాజీపేట

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాజకీయ కార్యదర్శి తొండాపు దశరథ జనార్ధన్ గారిని మంగళగిరి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఎయిర్‌పోర్ట్ లో కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలలో పాల్గొని కేక్ కట్ట చేసి పూలబొకే అందజేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటర్ మార్క్స్ లిస్ట్ పోయినది

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామ కాపురస్తులు, మానేపల్లి సాయి తరుణ్ కుమార్, తండ్రి: పెద్దిరాజు అను నాయొక్క ఇంటర్ మీడియట్ ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ ది.21.03.2025వ తేదీన జిరాక్స్ తీయించుకొని నిడదవోలు నుండి గణపతి సెంటర్ దారి మార్గంలో బైక్‌మీద వెళుచుండగా పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

మానేపల్లి సాయి తరుణ్ కుమార్, తండ్రి:పెద్దిరాజు
ఫోన్: 8121480997

పాస్‌పోర్ట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, సమనస గ్రామానికి చెందిన తోట వినాయకరావు S/o. సుబ్బారావు కి చెందిన నెంబరు N 0697393 గల పాస్‌పోర్ట్ పడిపోయినది. ది. 12-02-2025 తేదీన పాస్‌పోర్ట్‌ను జీరాక్స్ తీయించుకునే నిమిత్తం సమనస నుండి ఎర్ర వంతెన దగ్గరకు మోటారు సైకిల్‌పై వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

తోట వినాయకరావు
S/o. సుబ్బారావు (బాబ్జి)
డో.నెం. 3-148, సమనస గ్రామం
అమలాపురం మండలం
సెల్: 92475 77533

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 28/2024

Between:
పిల్లా శ్రీనివాసు -వాది
AND
వంగా ధనలక్ష్మి, W/o. రత్నరాజు, 33 సం॥లు, గృహిణి, డో.నెం. 3-33, ఈదరపల్లి, అమలాపురం మండలం, అమలాపురం DMC, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని అందుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 11-4-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయముగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బి.మహేశ్వరరావు
మండపేట ఆర్.లక్ష్మిదేవి
02-4-2025 అడ్వకేట్స్, మండపేట

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 57/2021

Between:
కమ్మా వరలక్ష్మి -వాది
AND
మెర్ల రామకృష్ణ అండ్ 2 అదర్స్ -ప్రతివాదులు
మెర్ల రామకృష్ణ, S/o. లేటు నారాయణమూర్తి, C/o. ముత్యాల సత్యనారాయణ, 55 సం॥లు, 1-145, రాయవరం గ్రామం & మండలం, అనపర్తి DMC

పై నెంబరు దావా O.S. No. 57/2021 లో మొదటి ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపిననూ మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 11-4-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయముగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఆర్.లక్ష్మిదేవి
మండపేట బి.మహేశ్వరరావు
02-4-2025 అడ్వకేట్స్, మండపేట

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 670/2024 in O.S. 244/2017

Between :
దేవవరపు మంగ అండ్ అదర్స్ ...పిటీషనర్స్
మరియు
పడాల నూకరాజు అండ్ అదర్స్ ..రెస్పాండెంట్స్
To రెస్పాండెంట్: 8
పడాల పార్వతి, W/o.(లేట్) లోవకుమార్, వయసు 62 సం॥లు డో.నెం.6-2-137, గృహిణి, హౌస్ ఆఫ్ లింగం సుబ్బారావు, ఇంద్రపాలెం, కాకినాడ-6, కాకినాడ జిల్లా.

పై దావాలో 3వ ప్రతివాది గారు మరణించిన కారణంగా వారికి మీరు వారసులై వున్నందున మిమ్మలను దావాలో చేర్చుటకు దాఖలు చేసిన పిటీషన్ లో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నంబరు గల పిటీషన్ **ది.24-04-2025 తేదీన** వాయిదా అయి వున్నది. కావున ఆ రోజు **ఉదయం గం. 10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై పిటీషన్ లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు)

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.01-04-2025 పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ
I.A. No. 692/2023
A.S.S.R. No. 2753/2023

Between:
Peddiredla Prasad and Others
...*Petitioner/ Appellants*
AND
Dannana Satyadevi
...*Respondent*

దన్నన సత్యదేవి, భర్త: రమణ, వయస్సు 62 సం॥లు, గృహిణి, డో.నెం. 23-12-35, 3వ వీధి, లలితానగర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా *(వాది)*

పై నెంబరు కేసులో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తప్పించుకు తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తము **ది. 15-4-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Court Order)
A.V.CH.S.S.MURTHY
K.V.BHADRA RAO
K.SRINIVANI
Advocates, Kakinada
Cell: 9440177063

గ్రామపంచాయతీ కార్యాలయము, గోగన్నమఠం
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

గోగన్నమఠం-బెండమూర్లలంక జాయింటు రేవు బహిరంగ వేలం ప్రకటన

31-03-2025వ తేదీ ఉదయం గం॥ 11.00లకు గోగన్నమఠం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మరియు గోగన్నమఠం బెండమూర్లలంక జాయింట్ కమిటీ చైర్మన్ వారిచే అనగా ది. 04-04-2025 నుండి 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సరం కాలమునకు రేవులో రుసుములు వసూలు చేసుకునే హక్కునకు బహిరంగ వేలం వేయబడును. కావున పాటలో పాల్గొనదలచినవారు షరతులకు లోబడి బహిరంగ వేలంలో పాల్గొనవలెను. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు సమయములో వచ్చి తెలుసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

<u>ముఖ్య షరతులు:</u>
1. ధరావత్తు రూ. 50,000/-లు. **2.** మోతుబరి సర్టిఫికెట్ రూ. 5,00,000/-లు (అక్షరాలా ఐదు లక్షల రూపాయలు మాత్రమే) విలువ గల మోతుబరి సర్టిఫికెట్ శ్రీ మండల తహశీల్దార్ వారిచే జారీ చేయబడిన టైటిల్ డీడ్ దాఖలు చేయవలెను. **3.** బోట్ లైసెన్సు మరియు పర్మిషన్ కలిగిన బోట్లు, లైఫ్ జాకెట్లు కలిగియుండవలెను. **4.** హెచ్చు పాటదారుడు పాట మొత్తంనకు 3% స్టాంప్ డ్యూటీ చెల్లించుచూ తన సొంత ఖర్చులతో అగ్రిమెంట్ రిజిష్టరు చేయించి ఇవ్వవలెను. **5.** ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పాట రద్దుపరిచే అధికారం గ్రామ పంచాయతీ వారికి అధికారం కలదు.

సం/- పి.వి.యస్.వి.ప్రసాద్, కార్యదర్శి, గ్రామపంచాయతీ, గోగన్నమఠం
సం/- శ్రీమతి అల్లు విజయలక్ష్మి, సర్పంచ్ మరియు చైర్మన్, గోగన్నమఠం, బెండమూర్లంక జాయింట్ రేవు కమిటీ

గ్రామపంచాయతి కార్యాలయం - నగరం
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

<u>ఆర్.సి. నెం./2025</u> <u>తేది.01-04-2025</u>

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, నగరం గ్రామపంచాయతీకి 2025-26 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 05-04-2025వ తేదీ శనివారం ఉదయం 10 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు 11 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు ధరావత్తులకు ఇతర వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1	పబ్లిక్ హెల్త్ సామాన్లు, ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం హైపోక్లోరైడ్ సరఫరా	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	వీధి లైట్లు విడి భాగములు మరియు కొత్తవి	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	CPWS విడి భాగములు, RWS కుళాయి విడి భాగములు సరఫరా	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
4	స్టేషనరీ సామాన్లు & ఫారములు	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
5	కాంట్రాక్టు సిబ్బంది (4 నెం.)	ది.01-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

<u>షరతులు:</u> ప్రజారోగ్య సామాగ్రి డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.

సం/- శ్రీమతి జాలెం రమణకుమారి, సర్పంచ్, గ్రామపంచాయతి, నగరం
సం/- పి.ఎస్.వి.ప్రసాద్, పంచాయతి కార్యదర్శి, నగరం గ్రామపంచాయతి

గ్రామపంచాయతి కార్యాలయం - గోగన్నమఠం
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

<u>ఆర్.సి. నెం./2025</u> <u>తేది.01-04-2025</u>

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గోగన్నమఠం గ్రామపంచాయతీకి 2025-26 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 05-04-2025వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2025-26 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500/-
2	2025-26 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2025-26 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2025-26 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-
5	కాంట్రాక్ట్ సిబ్బంది (4 నెం.)	500/-

<u>నోట్:</u> గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి అల్లు విజయలక్ష్మి సురేష్‌బాబు, సర్పంచ్, గ్రామపంచాయతి, గోగన్నమఠం
సం/- పి.ఎస్.వి.ప్రసాద్, పంచాయతి కార్యదర్శి, గోగన్నమఠం



స్థలాన్ని పరిశీలిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్

అంగన్‌వాడీ స్థలం కబ్జాపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లి దేవాంగుల కాలనీలో అంగన్ వాడీ కేంద్రం భవన నిర్మాణానికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.రమా దేవి బుధవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. విలసవిల్లిలో ఐదు సెంట్ల ప్రభుత్వ భూమిని అంగన్‌వాడీ భవన నిర్మాణానికి పంచాయతీ తీర్మానం చేసినట్టు తెలిపారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరై నిర్మాణం చేపట్టే సమయంలో ఆ స్థలంలో గ్రామానికి చెందిన వ్యక్తి కబ్జా చేసి పాక నిర్మాణం చేపట్టారని ఫిర్యాదుల పేర్కొన్నారు.

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 109/2020

Between:
గుండుమళ్ళ అన్నపూర్ణ -వాది
AND
దండి శ్రీనివాసరావు, S/o. లేటు అప్పారావు, హిందు, 45 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 6-241బి, కేశవరం, మండపేట మండలం, ప్రస్తుతం డో.నెం. 18-4-9, ఆయోధ్య రామపురం, సామర్లకోట, కాకినాడ జిల్లా. -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 11-4-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయముగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఆర్.లక్ష్మిదేవి
మండపేట బి.మహేశ్వరరావు
02-4-2025 అడ్వకేట్స్, మండపేట

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 50/2021

Between:
Gupta Sales Corporation, Rep. by its Prop: వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ అండ్ అనదర్ -వాదులు
AND
1. Saravana Electricals, Rep. by its Prop: యర్రంశెట్టి వీర వెంకట వేణుగోపాలకృష్ణ, మెయిన్‌రోడ్, అమలాపురం.

1. యర్రంశెట్టి వీర వెంకట వేణుగోపాలకృష్ణ, Prop of Saravana Electricals, Main Road, Amalapuram అమలాపురం DMC. -ప్రతివాదులు

పై నెంబరు O.S. 50/2021 దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 11-4-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయముగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఆర్.లక్ష్మిదేవి
మండపేట బి.మహేశ్వరరావు
02-4-2025 అడ్వకేట్స్, మండపేట

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట
E.P. 20/2018, O.S. 117/2012

Between:
పడాల సత్యకళ -DHr/ వాదులు
మరియు
కర్రి సత్యనారాయణరెడ్డి, వగైరా -JDrs/ ప్రతివాదులు

To:
JDr-5: కర్రి వెంకట శ్రీనివాసరెడ్డి, S/o. అమ్మిరెడ్డి, హిందూ, వయస్సు 41, డో.నెం. 4-167, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

నోటీసు
మీకు పై గ్రంథములో ఎన్ని పర్యాయములు నోటీసు పంపినప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు అమలుకు ఆర్డరు చేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 15-04-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేనియెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 98495 64708

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట
O.S. 11/2023

Between:
కొవ్వూరి వీరెడ్డి, వగైరా -వాదులు
మరియు
కొవ్వూరి సుబ్బిరెడ్డి, వగైరా -ప్రతివాదులు

To:
D-6: కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, S/o. వెంకటరెడ్డి, వయస్సు 44, హిందూ, వ్యాపారం, డో.నెం. 1-73/6, తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
D-8: కొవ్వూరి ఈశ్వరరెడ్డి, S/o. సుబ్బిరెడ్డి, వయస్సు 56, హిందూ, వ్యాపారం, డో.నెం. 73-7-Q6/2, నారాయణపురం, రాజమహేంద్రవరం.
D-10: సత్తి వరలక్ష్మి, W/o. సత్యనారాయణ రెడ్డి, వయస్సు 50, హిందూ, గృహిణి, అంకాలమ్మ గుడి వద్ద, వై.ఎస్.ఆర్.వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.

నోటీసు
మీకు పై గ్రంథములో ఎన్ని పర్యాయములు సమను పంపినప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 15-04-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేనియెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 98495 64708